2
లో..




## సరైన ప్రణాళిక లేకనే యూరియా కొరత

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 30 ఆగస్టు 2025 పేజీలు : 14

ప్రకృతి విలయతాండవం..
ఆందోళన ఆగ్రహంతో
ప్రజలు

తుఫాన్లతో ప్రజలు
విలవిల..బీసీ రిజర్వేషన్లు
సలసల

కోర్టు ఆదేశాలు
అమలవుతాయా ఎన్నికలు
వాయిదా పడతాయా..!

ప్రభుత్వానికి ముందు నుయ్యి
వెనక గొయ్యి గా స్థానిక
సంస్థల ఎన్నికలు

## స్థానిక సంస్థల ఎన్నికలు

# ముందుకా... వెనుకకా..!?

మునుపెన్నడు లేని విధంగా ఓవైపు ప్రకృతి విలయతాండవం చేస్తూ దేశంలో, రాష్ట్రంలో ప్రజలపై నానా బీభత్సం సృష్టిస్తుంది. రోజుల తరబడి తుఫాన్ల దెబ్బకు ప్రాజెక్టులు నిండి వాగులు వంకలు ఏకమై గ్రామాలను పట్టణాలను పంటలను వరద నీటితో ముంచెత్తుతున్నాయి.

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి) :




## స్వామి రామానంద తీర్థలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)

మండలం జలాల్ పూర్ లోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో నిరుద్యోగ యువతీయువకులకు ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ చైర్మన్ డాక్టర్. ఎన్. కిషోర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాట ఎంట్రీ ఆపరేటర్ (డిజిటల్ మిత్ర)లో మూడున్నర నెలల కాల పరిమితితో ఇంటర్మీడియట్ పాస్ అయిన నిరుద్యోగులకు శిక్షణ ఇస్తామని దరఖాస్తుకు చివరి గడువు 08.09.2025 కావున యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## గ్రామ పంచాయతీ

# ఎన్నికల ఓటరు జాబితాపై సమీక్ష

2
లో..

ఓటరు జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 లోగా తెలియజేయాలి
తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి
నల్గొండ జిల్లాలో 869 గ్రామ పంచాయతీలు ఉండగా, 7494 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ ఆగస్టు 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):

## త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు

# అండగా ఉంటాను

ముఖ్యమంత్రితో మరోసారి మాట్లాడుతాను
నన్ను నమ్మండి మంచి రేటు ఇప్పించేందుకు కృషి చేస్తాను
ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



11
లో..



10
లో..

## గణేష్ నిమజ్జనంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి...!

# గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితా పై సమీక్ష

**ఓటరు జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 లోగా తెలియజేయాలి**

**తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి**

**నల్గొండ జిల్లాలో 869 గ్రామ పంచాయతీలు ఉండగా, 7494 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ఆగస్టు 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా రూపొందించి ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 లోగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నీ రాజకీయ పక్షాల ప్రతినిధులతో కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో గ్రామపంచాయతీ వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 28 న సంబంధిత ఎంపీడీవోల ద్వారా మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలు, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని, ఈ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలపై రాజకీయ పార్టీలు అభ్యంతరాలను ఈ నెల 28 నుండి 30 వరకు సమర్పించవచ్చని, వచ్చిన అభ్యంతరాలను ఈనెల 31న పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందని, తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 2న ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30న శనివారం ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ సూచించారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. నల్గొండ జిల్లాలో 869 గ్రామ పంచాయతీలు ఉండగా, 7494 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 10 లక్షల 73,506 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 600 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైతే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే అధికారం ఉంటుందని వివరించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఉప ఎన్నికల అధికారి నారాయణ అమిత్ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రక్రియను వివరించారు. ఈ సమావేశానికి బి ఆర్ఎస్ నుండి కంచర్ల భూపాల్ రెడ్డి ,మల్లికార్జున్,



పంకజ్ యాదవ్, పిచ్చయ్య, బిజెపి నుండి లింగస్వామి, బిఎస్పీ యాదగిరి, టిడిపి తరపున రఫీక్, సిపిఐఎం తరపున హాజరైన నర్సిరెడ్డి లు పలు సూచనలు చేశారు. ముసాయిదా ఓటరు జాబితా కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందుగానే అందించాలని, డబుల్ ఓటర్లను తొలగించాలని, ఏ వార్డులోని ఓటర్లు అదే వార్డులో ఉండేలా చూడాలని, ఒక ఇల్లు ఒకే వార్డులో వచ్చేలా చూడాలని, గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలాల వారిగా వాట్సఅప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, అభ్యంతరాల సమర్పణకు తేదీ పొడిగించాలని, దీర్ఘకాలంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులను మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి సైదిరెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి ఎస్కే అన్సారి, అద్దంకి రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలు ముందుకా... వెనుకకా..!?

**ప్రకృతి విలయతాండవం.. ఆందోళన ఆగ్రహంతో ప్రజలు**

**తుఫాన్లతో ప్రజలు విలవిల..బీసీ రిజర్వేషన్లు సలసల**

**కోర్టు ఆదేశాలు అమలవుతాయా ఎన్నికలు వాయిదా పడతాయా..!**

**ప్రభుత్వానికి ముందు నుయ్యి వెనక గొయ్యి గా స్థానిక సంస్థల ఎన్నికలు**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో5,32,218 ఓట్లు నమోదు**

**17 మండలాలు, 427 గ్రామ పంచాయతీలు,3704 వార్డులు ఫైనల్**

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి) :**

మునుపెన్నడు లేని విధంగా ఓవైపు ప్రకృతి విలయతాండవం చేస్తూ దేశంలో, రాష్ట్రంలో ప్రజలపై నానా బీభత్సం సృష్టిస్తుంది. రోజుల తరబడి తుఫాన్ల దెబ్బకు ప్రాజెక్టులు నిండి వాగులు వంకలు ఏకమై గ్రామాలను పట్టణాలను పంటలను వరద నీటితో ముంచెత్తుతున్నాయి. ఈ దెబ్బకు ప్రజలంతా భీతావహులై కూడు గూడు లేక అన్నమో రామచంద్ర అంటూ అగోరిస్తున్నారు. నిలువ నీడ లేక నీటిలోనే రోజుల తరబడి అగోరిస్తున్నారు. ప్రకృతి ప్రపోపానికి బలైపోయిన ప్రజలను ప్రభుత్వం ఆదుకునే పనిలో నిమగ్నమై ఉన్నది. మరికొన్ని ప్రాంతాలలో దీనికి భిన్నంగా వర్షాలు లేక చెరువుల్లోకి నీరు రాక కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇలాంటి కరువు మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలంలో నెలకొని ఉన్నది. నేటికీ ఒక్క చుక్క చెరువుల్లోకి చేరకపోవడం విడ్డూరంగా మారింది. ఇలాంటి పరిస్థితులలో కోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ చివరి వరకు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించే పరిస్థితులు ఉంటాయా అన్నది అనుమానంగా మారింది. ప్రకృతి ప్రకోపానికి ప్రజలు విలవిలలాడుతుంటే స్థానిక సంస్థల ఎన్నికలను వెళితే ప్రజల నుంచి ఎటువంటి వ్యతిరేకత వస్తుందోనని ప్రభుత్వం ఆందోళన చెందుతూ ఉన్నట్లుగా తెలుస్తుంది. కానీ ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణ కోసమే ఓటర్ల జాబితాలను సిద్ధం చేసి మండల స్థాయి వరకు వాటిని పంపించి ఎన్నికలకు సిద్ధం కావాలని ఆదేశించింది. దీనితో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల నేతృత్వంలో గ్రామ పంచాయతీలలో ఎన్నికలపై అఖిలపక్ష నాయకులను పిలిచి సమీక్ష సమావేశాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నారు. తుఫాన్లతో గ్రామాలన్నీ అల్లకల్లోలంగా మారిన సమయంలో ఎన్నికలను నిర్వహించడం సరియైనది కాదని కాంగ్రెస్ నాయకులకు క్రింది స్థాయి కార్యకర్తలు వివరిస్తున్నట్లుగా తెలుస్తుంది. రాష్ట్రంలో ఉన్న తాజా తుఫానుల పరిస్థితుల ను బేరీజు వేసుకొని ఎన్నికల సంఘం ఏర్పాట్లను ప్రభుత్వం నిలవరిస్తుందా లేక ఎన్నికలకు వెళ్తుందా అన్నది ప్రస్తుతానికి ప్రశ్నలు గానే మారాయి. ఓవైపు కోర్టు ఆదేశాలను అమలు చేయాలా.. లేక ఎన్నికలను వాయిదా వేసి తుఫాన్ల ప్రభావం నుంచి ప్రజలను గట్టెక్కించాలా అన్నది ప్రభుత్వం తేల్చుకోవాల్సి ఉంటుంది. మరోవైపు బీసీ రిజర్వేషన్ల పంచాయతీ రాజకీయ పార్టీల మధ్య ప్రజల మధ్య నడుస్తూనే ఉన్నది. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఎన్నికలకు వెళితే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ నాయకులు, ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ అంచనాలు వేస్తున్నట్లుగా తెలుస్తుంది.యాదాద్రి జిల్లాలో 5,32,218 ఓటర్లు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం ఖరారు చేసింది. జిల్లాలో 17 మండలాలు, 427 గ్రామపంచాయతీలు, 3704 వార్డులు ఉన్నాయి. సంస్థాన్ నారాయణపురం మండలంలో 31 గ్రామపంచాయతీలు 260 వార్డులు, 40,096 ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పరిస్థితిలు ఎలా ఉన్నా కోర్టు ఆదేశాల ప్రకారం ఎన్నికల సంఘం మాత్రం గ్రామపంచాయతీల ఎన్నికల ఏర్పాట్ల కోసం ముందుకే వెళుతున్నట్లుగా తెలుస్తుంది. ఇప్పటికే ఓటర్ల జాబితాలను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు చేరవేశారు. ఈనెల 30న ఎంపీడీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులతో ఓటర్ల జాబితా పై పోలింగ్ కేంద్రాలపై సమీక్ష సమావేశాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# సరైన వ్యవసాయ ప్రణాళిక లేకనేయూరియా కొరత

**సీజనల్ విషజ్వరాలను అరికట్టాలి**

**బత్తాయి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి డిమాండ్**

**మిర్యాలగూడ,ఆగస్టు 29,( ప్రజాజ్యోతి ):**

కేంద్ర ప్రభుత్వం వివక్ష, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం కేవలం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని,ఇందులో ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వాని కి రాజకీయ ప్రయోజనాలు తప్ప,దేశ ప్రజల అభివృద్ధి పట్టదు అన్నారు. బిజెపి ప్రభుత్వాలు లేని రాష్ట్రాలలో రాజకీయ కక్షతోపట్టించుకోవడంలేదని ఆరోపించారు. ముందు గానే బఫర్ స్టాక్ నిల్వ చేసుకోవాల్సినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అలా చేసుకోకపోవడం వల్ల ఇప్పుడు యూరియా కొరత ఏర్పడిందని, దీనివలన రైతులు క్యూ లైన్ లో రోజుల తరబడి నిలబడి అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన యూరియా తెప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అనేకమంది ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులై యారన్నారు. విష జ్వరాలు, డెంగు, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు సోకి పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యపాలవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు సరిగా లేక చనిపోతున్నారనిచెప్పారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య బృందాలను పంపించి వైద్య సేవలుఅందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే విధంగా మొబైల్ టీంలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సంస్థలు లేకపోవడం కారణంగా పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, దానిని మెరుగు పర్చాలన్నారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని రోజురోజుకు బత్తాయి పంట సాగు తగ్గిపోతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం బత్తాయి పంటకు ధర కల్పించకపోవడం, రాయితీలు ప్రోత్సాహకలు ఇవ్వకపోవడంతో బత్తాయి రైతులు నష్ట పోతున్నార న్నారు. బత్తాయి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులుడాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యుడు రేమిడాల పరుశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, డ్రైనేజీ మరమ్మతులు చేపట్టాలని డిమాండ్

## నాంపల్లిలో చెరువులను తలపించే రోడ్లు



**నాంపల్లి,ఆగస్టు,29(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో సిపిఐ(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ మండల కేంద్రంలో వర్షం వస్తే చెరువులను తలపించే విధంగా రోడ్లు ఉన్నాయి.రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరారు. డ్రైనేజీ, సిసి రోడ్డు పలగడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారు. పబ్లిక్ నల్ల మోరిలోనే ఉండడంతో నీళ్లు వాడడంతో రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, కనీసం బాధ్యతలు కూడా నెరవేర్చకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సిపిఎం మండిపడ్డారు. డ్రైనేజీ మరమ్మత్తులు చేపట్టి సిసి రోడ్డు వేయాలన్నారు. ఊర్లో కోతుల బెడదతో ఇండ్లలోకి కోతులు వచ్చి సమానులు ధ్వంసం చేస్తూ కిరాణా షాపుల్లో వస్తువుల్ని వ్యాపారులని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ప్రజలు తెలియజేశారు. కోతుల బెడద గ్రామపంచాయతీ బాధ్యత తీసుకొని కోతులని పట్టించి అడవిలో వదిలేయాలని అన్నారు.రైతులకు ఎరువుల సమస్య తీవ్రతరంగా ఉందని అందుబాటులో యూరియా ఉంచాలని గతంలో ధర్నా నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పెరుమాండ్ల కృష్ణయ్య, జయసుధ, శోభ వెంకటయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలి

**నాంపల్లి, ఆగస్టు, 29 (ప్రజా జ్యోతి):**

మండలంలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నేతల రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, యూరియా కొరత పైన ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే మండలంలో సాగు చేస్తున్న సాగు విస్తీర్ణం అంచెనవేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో తీవ్రమైన ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలియజేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సూదన బోయిన రమేష్ ,వ్యవసాయ మండల కార్యదర్శి నేరెళ్ల సైదయ్య, కానుగుల మహేష్, కోరె సత్తయ్య, కోరే అంజయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ప్రాణాలు పోయిన... పాలకులకు పట్టింపు లేకపోయే..



**ప్రజా సమస్యలు పరిష్కరించడంలో "ప్రభుత్వం విఫలం"**

**- తక్షణమే మండల వ్యాప్త సమస్యలను పరిష్కరించాలి**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ**

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)**

మండలంలోని జలాల్ పూర్ చెరువు కట్టమీద నిత్యం ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న పాలకులు పట్టించుకోకుండా ఉన్నారని, ప్రమాదాలు జరిగినప్పుడే బడ్జెట్ కేటాయిస్తూ పని మాత్రం చేయకుండా గాలికి వదిలేస్తున్నారని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా నెలకొన్న ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ భూదాన్ పోచంపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ధర్నా నిర్వహించి తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే దారి రేవణపల్లి-పెద్ద రావులపల్లి రోడ్డు గుంతల మయమై చెరువులను తలపిస్తున్నాయని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టి డబల్ రోడ్డు వెయ్యాలని అన్నారు. మండల వ్యాప్తంగా గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టగా స్థానిక ఎమ్మెల్యే హడావిడిగా రోడ్లను శంకుస్థాపన చేసి వదిలేసారని అట్టి రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పోచంపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా మార్చి 24 గంటల వైద్యం అందుబాటులో ఉంచాలని అన్నారు. అదేవిధంగా పోచంపల్లి మండల, పట్టణ కేంద్రంలో నిర్మాణం పూర్తయినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారికి వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు అర్హులైన వారందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి అర్హులైన వారందరికీ పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానంగా గత నాలుగు సంవత్సరాల క్రితం జూలూరు రుద్రవెల్లి గ్రామాల మధ్యన మరియు శివారెడ్డి గూడెం దంతూరు గ్రామాల మధ్యన బ్రిడ్జిల నిర్మాణం కోసం బడ్జెట్ కేటాయించి పనులు చేయించడంలో ప్రభుత్వం కానీ అధికారులు కానీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తక్షణమే నిర్మాణం నత్తనడక నడుస్తున్న బ్రిడ్జి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి ప్రసాదం విష్ణు,గూడూరు బుచ్చిరెడ్డి,మంచాల మధు,పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, పున్నముని కృష్ణ మండల కమిటీ సభ్యులు నెలకండి జంగయ్య,నోముల కృష్ణారెడ్డి,పత్తి బిక్షపతి, సామజంగారెడ్డి నాయకులు వరాల మల్లారెడ్డి, కాగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం తక్షణం చేపట్టాలి

**౦ గ్రామాలలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలి**


**- సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య డిమాండ్**

**భువనగిరి,రూరల్ ఆగస్ట్ 29**



(ప్రజాజ్యోతి)అనాజిపురం నుండి రాయిపహాడ్ తండతో పాటు వివిధ గ్రామాలకు రాకపోకలు,సాగించే చిన్నేరు వాగుపై తక్షణం బ్రిడ్జి నిర్మాణం చేయాలని,గ్రామాలలో పేరుకపోయినా ప్రజా సమస్య లను పరిష్కరించాలని సిపిఎం మండల,కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో భువనగిరి,మండల పరిధిలోని అనాజిపురం,పెంచికల్ పహాడ్, రామకృష్ణాపురం గ్రామాలలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అంజయ్య, మాట్లాడుతూ,పెంచికల్ పహాడ్ గ్రామంలో అధిక వర్షాలతో నష్టపోయిన పదిమంది రైతులకు వెంటనే నష్ట పరిహారం ఇచ్చి ఆదుకో వాలని,గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణానికి సంబం ధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అనాజిపురం గ్రామంలో అర్హత కలిగిన పేదలందరికీఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేసినారు.గ్రామాలలో రోడ్లు, మురికి కాలువలు,వీధిలైట్ల సమస్యలు చాలా పెద్ద ఎత్తున ఉన్నాయని ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించి పరిష్కరించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం,మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, అబ్దుల్లా పురం వెంకటేష్ సిపిఎం అనాజిపురం,రెండవ శాఖా కార్యదర్శి కదారి కృష్ణ పెంచికలపహాడ్ శాఖ కార్యదర్శి సుబ్బురు పోచయ్య,రెండు గ్రామాలకు సంబంధించిన సిపిఎం కార్యకర్తలు,ప్రజలు ఎండి వలి బొల్లేపల్లి స్వామి తోటకూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కాలిన బాధితునికి ఆర్థిక సాయం అందజేసిన తహసిల్దార్.



నడిగూడెం, ఆగస్టు 29 ,ప్రజాజ్యోతి: నడిగూడెం మండలం రామాపురం గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతంతో ఇల్లు కాలిపోయిన బాధితుడు వారణాసి అంజయ్యకు తహశీ ల్దార్ రామకృష్ణారెడ్డి, నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకట్ రెడ్డితో కలిసి 5000 రూపాయలు, నిత్యవసర వస్తువులు శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి రాంబాబు, డీలర్ల సంఘం నడిగూడెం మండల అధ్యక్షులు వరికల రమేష్, ఉపాధ్యక్షులు పప్పుల లక్ష్మీ నరసయ్య, ఉపేందర్, వాసు ,కిరణ్, ధనయ్య, సామేలు ,తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోండి

**తుర్కపల్లి మండలం, ఆగస్టు 29(ప్రజా జ్యోతి)**

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల ,కళాశాల నందు 2025- 26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి ఇంటర్ వరకు మిగిలిన ఖాళీలకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు మరిన్ని వివరాల కోసం పాఠశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని తెలిపారు.



# గీత కార్మికుల ఐడి కార్డు, గుర్తింపు, భద్రతకు పునాది

## గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్



**నాగారం ఆగస్టు 29 ప్రజా జ్యోతి.**

గీత ౹ల ఐడి కార్డు, గుర్తింపు, భద్రతకు పునాది అని గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో గౌడ సంఘం గీత కార్మికులకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో వేలాది గీత కార్మికులు ప్రతిరోజు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి వృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం జారీ చేసే ఐడి కార్డుకార్మికులకు చాలా అవసరమని, ఐడి కార్డు ద్వారా గీత కార్మికులకు స్పష్టమైన గుర్తింపు లభిస్తుందని అన్నారు. దీంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు ఉపయోగపడుతుందని, ప్రమాదం జరిగితే బీమా సాయం, వైద్య సదుపాయాలు, కుటుంబానికి ఆర్థిక రక్షణ లాంటి ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన గీత కార్మికుల భీమా పథకం ద్వారా ప్రమాదవశాత్తు మరణం లేదా గాయాలపాలైన వారి కుటుంబాలకు 5 లక్షల వరకు బీమా సాయం అందుతుందని గీత కార్మికుల ఐడి కార్డు కేవలం ఒక గుర్తింపు పత్రం మాత్రమే కాదు, వారి జీవితానికి భద్రత, గౌరవం, ప్రభుత్వ సహాయం పొందే హక్కుకు ప్రతీకగా మారిందని, ఐడి కార్డుతో గీత కార్మికులు సామాజిక భద్రత, ఆర్థిక రక్షణ, భవిష్యత్తు సంక్షేమ పథకాలన్నింటిని సులభంగా ప్రతి గీత కార్మికుడు పొందగలరని తెలిపారు. ఐడి కార్డు కలిగిన ప్రతి గీత కార్మికుడు 50 సంవత్సరాలు దాటిన తర్వాత గీతా కాల్ మీ పెన్షన్ పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ గౌడ్, పొదిల ప్రవీణ్ గౌడ్, పొదిల సందీప్ గౌడ్, పొదిల వెంకన్న గౌడ్, పొదిల లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



**నడిగూడెం, ఆగస్టు 29, ప్రజా జ్యోతి:**

మండలంలోని రామాపురం గ్రామంలో ని మండల పరిషత్ ప్రాథమిక (హెచ్ డబ్ల్యు) పాఠశాల లో ఆరు వేల విలువగల మైక్ సెట్ ను అదే గ్రామానికి చెందిన గుజ్జ స్వప్న పిచ్చయ్య దంపతులు బహుకరించారు. స్వప్న ప్రైమరీ విద్యాభ్యాసం ఇదే పాఠశాలలో చదువుకొని ప్రస్తుతం హైదరాబాదులో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సొంత గ్రామంలోని పాఠశాల మీద ప్రేమ అభిమానం తో ఈ మైక్ సెట్ ను బహుమతిగా ఇచ్చినందుకు చాలా సంతోషం గా ఉందని తెలిపారు. పిల్లలు అందరు క్రమశిక్షణ తో పాటు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు..రాబోయే రోజులలో పాఠశాల విద్యార్థులకు కావాల్సిన సామాగ్రి అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపయ్య, ఉపాధ్యాయుడు ఏడుకొండలు స్వప్న పిచ్చయ్య లను అభినందించి సన్మానించారు.

# రాజపేటలో అన్నదాతకు యూరియా కష్టాలు......

**ఒక్క బస్తా కోసం గంటల పాటు పడిగాపులు......**

**మరో 400 టన్నులు యూరియా అవసరం.**

**రాజపేట, ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి)**

రాజపేట మండలంలో యూరియా కొరతతో రైతులు రోడ్డెక్కి అవస్థలు పడుతున్నారు. కావలసింది కొండంత వచ్చింది గోరంత అన్నట్లుగా యూరియా సరఫరా ఉంది. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలోని రేణికుంట పిఎసిఎస్ గోదాము వద్ద ఉదయం నుండి మధ్యాహ్నం వరకు రైతులు యూరియా కోసం బారులు తీరి పడిగాపులు కాసారు. 222 బస్తాలు రాగా, సుమారు వెయ్యికి పైగా రైతులు యూరియా బస్తాల కోసం ఎదురు చూశారు. తమకు కావాల్సిన యూరియా బస్తాలు ఇవ్వాలని ఉదయం పట్టా పాసు పుస్తకాలు ఆధార్ కార్డు జిరాక్స్ లను వరుస క్రమంలో నుంచి ఆశతో నిలబడ్డ రైతులకు నిరాశ మిగిలింది. అవసరమున్నన్ని కాకుండా కేవలం రైతుకు ఒకటి లేక రెండు బస్తాలు మాత్రమే అందించి ఈపాస్ మిషన్లో నమోదు చేశారు. మరో 4 టన్నులు యూరియా వస్తేనే రాజపేట మండలంలో సరిపోతుందని అధికారులు తమ నివేదికల ద్వారా తెలిపారు. రెండు రోజులకు ఒకసారి 10 టన్నుల యూరియా వస్తుందని రైతులందరికీ దశలవారీగా ఇవ్వడం జరుగుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారి పద్మజా తెలిపారు. యూరియా కోసం తిప్పలు పడడం 10 సంవత్సరాల నుండి ఇదే మొదటిసారి అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన యూరియా సకాలంలో అందించకపోతే రైతుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడక తప్పదని హెచ్చరించారు.

# రాజపేటలో రైతులకు అవగాహన కార్యక్రమం

రాజాపేట ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) రాజాపేట పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, రాజపేట గ్రామ మదర్ డైరీ పరస్పర సహకార సంఘం భవనంలో ఫీడ్ బజార్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడిపోశిక రైతులకు అవగాహన సదస్సు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం. చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడిపశువులు పోషించే రైతులందరూ విరివిగా పశుగ్రాసాలు సాగు చేసుకోవాలని తెలిపారు . అదేవిధంగా పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేయడం వలన పాడి పశువులలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది దానితోపాటు పాలలో వెన్న శాతం పాల ఉత్పత్తి పెరుగుతాయని, అందువలన పాడి రైతు సోదరులందరూ పప్పు జాతి పశుగ్రాసాలు తప్పకుండా సాగు చేయాలని సూచించా రు. పప్పు జాతి పశుగ్రాసాలు అనగా దశరథ గడ్డి స్టైల్లో లేసర్న్, మునగ, స్వీట్ పొటాటో వంటి పప్పు జాతి పశు గ్రాసాలు పెంచుకోవాలని చెప్పారు. మూడింట రెండవ వంతు గడ్డి జాతి పశుగ్రాసాలను మూడింట ఒకటవ వంతు పప్పు జాతి పశు




వులకు పశుగ్రాసాలను పశువులకు అందించాలన్నారు,ఈ విధంగా చేయడం వలన దాన ఖర్చు తగ్గి పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని వివరించారు, ఈ సమావేశంలోమదర్ డైరీ, మేనేజర్, శేఖర్, సంధిళ్ల భాస్కర్, వేణు, కాకళ్ల. ఉపేందర్, జస్వంత్, సట్టు తిరుమలేష్, వేణు, ఉదయ్,పశు వైద్య సిబ్బంది శ్రీకాంత్, సూపర్ వైజర్ రాములు పాడి రైతులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి జెల్ల పరమేష్ 50 కిలోల బియ్యం సాయం.

**రాజపేట, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండల పరిధిలో ని బేగంపేట గ్రామానికి చెందిన ఆముదాల రమేష్ ఇటీవల మరణించగా ఆ కుటుంబానికి శుక్రవారం జెల్ల పరమేష్ యువసేన తరపున 5వేల రూపాయలు ఆర్థిక సాయం 50 కిలోల బియ్యాన్ని అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు జెల్ల కరుణాకర్, కొత్తపల్లి ప్రసాద్, ఓరిగంటి నాగరాజు, రంగ బాల నరసయ్య, ఎండి యాకూబ్ తదితరులు ఉన్నారు.

# రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో సమావేశం

**తుర్కపల్లి మండలం, ఆగస్టు 29( ప్రజా జ్యోతి)**




గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 లో భాగంగా తుర్కపల్లి మండలం కు చెందిన ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్లలో అభ్యంతరాలు పరిశీలించిన విషయమై అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వేణుగోపాలపురంలో సిపిఎం పోరుబాట.

నడిగూడెం, ఆగస్టు 28, ప్రజా జ్యోతి:
నడుగూడెం మండలం వేణుగోపాలపురం గ్రామంలో సిపిఎం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం పోరుబాటకార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అనేక సమస్యలు పేరుకు పోయాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు కోరట్ల శ్రీనివాస్,రేఖ తిరపయ్య,శాఖ కార్యదర్శి సంపతి పిచ్చయ్య,సంపత్ చిన్న గోపాల్, శ్రీకాంత్, రాములమ్మ, రాంబాయి,వెంకమ్మ, సక్కుబాయి, ఈరమ్మ,నాగమణి, శిరీష, శ్రీలత,వెంకటమ్మ, బుచ్చమ్మ, పూజిత,సంపత్ గోపాల్,ఏడుకొండలు, వెంకన్న, చినరామయ్య, వీరబాబు,ప్రసాద్,పెద్ద గోపయ్య, వెంకన్న, నాగమణి సైదులు,కనకారావు,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..



## మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి) బీ సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గంగాదేవి చెన్నయ్య మరణించడంతో అతని కుటుంబానికి బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 10 వేల రూపాయలను అందజేశారు. చెన్నయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాదేవి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు, నాయకులు బోల్లెం ఎల్లయ్య, గంగాదేవి కృష్ణయ్య, గంగాదేవి నరసింహ, శ్రీను, ఎర్ర స్వామి, ఏర్పుల గాలయ్య, గంగాదేవి యాదయ్య, సత్తయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం చొరవతో అధనపు ట్రాన్స్ఫార్మర్



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)

మండలంలోని దేశముఖి, పిల్లాయిపల్లి, జూలూరు, జలల్ పూర్ గ్రామాలు గత కొంత కాలంగా లో వోల్టేజీ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి వెళ్ళగా వెంటనే సంబంధిత అధికారులు అధనపు ట్రాన్స్ఫార్మర్లు మంజూరి చేసి సమస్యను పరిష్కరించారు. దీనితో ఎమ్మెల్యేకు విద్యుత్ అధికారులకు గ్రామస్తులు అభినందనలు తెలిపుతూ సన్మానించారు.

### విద్యుదాఘాతంతో బాలుడు మృతి

హాలియా,ఆగస్టు29(ప్రజా జ్యోతి) :



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో అపశృతి చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా అనుముల గ్రామంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు పట్టుకొని దండెం మణికంఠ (11) అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడు ఉదయం వినాయకుడి విగ్రహం వద్ద భక్తి పాటలు పెట్టె క్రమంలో యాంఫిల్ వైర్లు తగిలి విద్యుత్ షాక్ కు గురయ్యాడు. చిన్న వయస్సులోనే తమ కుమారుడు కి నిండు నూరేళ్ళ నిండాయంటూ తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.విషయం తెలుసుకున్న హాలియా సీఐ దేవి రెడ్డి.సతీష్ రెడ్డి ఎస్ ఐ సాయి ప్రశాంత్ లు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంపై స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద నిబంధనలు పాటించాలని విద్యుత్ ఏర్పాటు చేసే సమయంలో ఎలక్ట్రిషన్ తోనే చేయించాలని నిర్వాహకులకు సూచించారు.మృతుడు తల్లి దండెం మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

## తెలుగు పంతుళ్లకు ఘన సన్మానం

మిర్యాలగూడ, ఆగస్టు 29,(ప్రజాజ్యోతి):



మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వ్యవహారిక భాషా ఉద్యమ పితామహులు ఆచార్య గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవం గా నిర్వహించుకోవడం ఆనవాయితీగా జరుగుతుంది.అందులో భాగంగా తెలుగు భాష బోధకులను మేరెడ్డి రామచంద్రారెడ్డి గ్రంథాలయ పతంజలి యోగ గురూజీ పోలిశెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యామిని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగు భాష ప్రపంచ దేశాల్లో అభివృద్ధి చెందాలని దానికోసం పోరాటం చేసిన మహానుభావుడు గిడుగు రామ్మూర్తి అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఈరోజు మనము అందరం తెలుగు భాష దినోత్సవం జరుపు కోవటం ఆనందంగా ఉందన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా పండితులు మరియు విద్యాలయాల్లో తెలుగు బోధించేఉపాధ్యాయులను సన్మానించారు. సన్మాన గ్రహీతలుగా గుడిపాటి కోటయ్య, మధుసూదన్ రెడ్డి, కృష్ణవేణి, శోభారాణి, ఇందిర, స్రవంతిలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కే రాచయ్య, గోవర్ధన్ రెడ్డి, శంకర్ నాయక్, నరేందర్, సూర్యారావు, వరలక్ష్మి, శివశంకర్, సుజాత, సుస్మిత, తులసి, వీరారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం చేయాలి

### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

హాలియా,ఆగస్టు29(ప్రజా జ్యోతి) :

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సూచించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా హాలియా పట్టణ పరిసర ప్రాంతాల్లో కొలువుదీరిన గణేష్ నిమజ్జనం చేసే అలీ నగర్ (14 వ మైలు) ప్రాంతాన్ని డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు తో కలిసి శుక్రవారం ప్రాంతాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించి వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంత



వాతావరణంలో నిర్వహించడానికి అన్ని భద్రత ఏర్పాట్లు చేయాలని ట్రాఫిక్ నియంత్రణ పై పోలీస్ రెవిన్యూ మున్సిపల్ శాఖల అధికారులకు తగు సూచనలు చేశారు.నిమజ్జనం చేసే ప్రదేశంలో భారీకెడ్స్,లైటింగ్,పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు.వినాయక నిమజ్జనానికి వచ్చే వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట తాహసిల్దార్ శాంతి లాల్, ఎంపీడీవో సుజాత,సీఐ సతీష్ రెడ్డి ఎస్ ఐ.సాయి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## భీమారం సూర్యాపేట రోడ్డుకు మోక్షమెన్నడో

### మిగిలిపోయిన పనులను తక్షణమే పూర్తి చేయాలి అని సిపిఎం పార్టీ నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు రేముదాల పరశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వేములపల్లి ఆగస్టు 29 ప్రజాజ్యోతి

సంవత్సరాలు గడువస్తున్న ఎన్నిసార్లు అధికారులకు మెమొరడం ఇచ్చిన భీమారం సూర్యాపేట రోడ్డు మోక్షం లేకుండా పోయిందనేది సిపిఎం జిల్లా నాయకులు రెముదాల పరుశరాములు అన్నారు. వర్షాలు కురిసి గుంటలు పెద్దగైన ఆ గుంటల రోడ్డు మీద తిరుగుతున్నటువంటి అధికారులు కానీ ప్రజాప్రతినిధులు గాని పట్టించుకునే పరిస్థితిల్లో లేరు టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు మోసపూరిత మాటలు చెప్పి కాలం గడుపుకొని వెళ్లిపోయింది. ఇప్పుడున్న ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావొస్తుంది ఈ యొక్క చిన్న రోడ్డు విషయంలో పూర్తి చేయలేని పరిస్థితిలో ప్రజాప్రతినిధులు ఆలోచిస్తున్నారు. ఈ రోడ్డు సూర్యాపేట ఆర్ అండ్ బి నల్గొండ ఆర్ అండ్ బి మిర్యాలగూడ ఆర్.ఎండ్ బి పరిధిలో ఈ రోడ్డు విస్తరణ ఉన్నది సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఈ రోడ్డు మార్గంగా నడిచే ప్రజల బాధలు పట్టించుకునే ఎడలో లేరు ఈ రోడ్డుకు గతంలో గ్యాంగ్ మెన్లు ఉండేది కానీ వారిని తొలగించిన తర్వాత గుంటలు పూడ్చే పరిస్థితిలో కూడా అధికారులు లేరు ప్రభుత్వాలు సహకరించడం లేదు అయినా ఈ రోడ్డుమీద నడిచే ప్రజలకు రోజు ఏదో ఒక పద్ధతిలో యాక్సిడెంట్ ద్వారా చాలామంది చనిపోయి దెబ్బలు తలగించుకొని వికలాంగులైై తిరుగుతున్నారు అయినా అధికారులు పట్టించుకున్న పరిస్థితుల్లో లేరని వారు హెచ్చరించారు అసంపూర్తిగా ఉన్నటువంటి గుంటల రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని చెప్పి వారు అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రెమదాల బిక్షం, బొమ్మగానే మహేందర్ సైదులు పంబ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

### జిల్లా క్రీడల అధికారి ధనంజయనైన సత్కరిస్తున్న పూల నాగయ్య

**ఆలేరు, ఆగస్టు 29(ప్రజాజ్యోతి):**

హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో జాతీయ క్రీడా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మేరా యువ భారత్ యాదాద్రి జిల్లా ఆధ్వర్యంలో, ఫ్రెండ్స్ క్లబ్ సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ క్రీడాకారులు, కోచ్‌లు, శారీరక విద్యా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య ఆధ్వర్యంలో క్రీడా రంగంలో విశిష్ట సేవలందించిన జాతీయ కబడ్డీ క్రీడాకారుడు కటిక శ్రీనివాస్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు మాదాస్ ఫిలిప్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ మాదాస్ జోసఫ్,అథ్లెటిక్స్ కోచ్ పూసలోజి కృష్ణ, జాతీయ కాకో క్రీడాకారుడు పూల చంద్రకుమార్, హాకీ కోచ్ మురళి, వ్యాయామ ఉపాధ్యాయులు యాట సందీప్, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు కళ్యాణ్



లక్ష్మీకాంత్, తుంగ పాండు, వోట్లపు మాధవ్, అనిల్ లను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా క్రీడల అధికారి ధనంజయను శాలువాతో ఘనంగా పూల నాగయ్య సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, క్రీడలు కేవలం వినోదం కోసం కాకుండా క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, జట్టు భావన పెంపొందించడంలో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. హాకీ సహా అనేక క్రీడలపై ఆసక్తి చూపిన యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమానాలు పాటించి ప్రజల మన్ననలు పొందాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ ఆగస్టు 29(ప్రజా జ్యోతి)**

ఆహార పదర్దాలు తయారీ లో నాణ్యత ప్రమానాలు పాటించి ప్రజల మన్ననలు పొందాలని రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమా ట్రో గ్రాఫి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.నల్గొండ పట్టణ కేంద్రంలో ని శివాజీ నగర్ సర్కిల్లో నూతనంగా నెలకొల్పిన బంగారు వాకిలి రెస్టారెంట్ ను వారు ముఖ్య అతిథిగా హాజరై రెస్టారెంట్ యజమాని పున్నం నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నలగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ బంగారు వాకిలి రెస్టారెంట్ నెలకొల్పడం చాలా అభినందనీయమని ఇక్కడ వచ్చే వినియోగదారులకు శుభ్రతో కలిగిన రుచికరమైన ఆహారా పదార్ధాలనుఅందిస్తూ ప్రజల మనలను చురగొనాలని యజమాన్యానికి సూచించారు.పట్టణం దిన దిన అభివృద్ధి చెందడంతో వ్యాపార రంగాలకు కేంద్ర బిందువుగా నల్గొండ పట్టణం నెలకొన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో కనగల్లు మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ కనగల్ మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య పగిళ్ల సైదులు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాక మేరు కుల మఠంలో ప్రత్యేక పూజలు



**ఆలేరు, ఆగస్టు 29(ప్రజాజ్యోతి):**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ జటగిరి శంకర దాసమయ్య స్వామి వారి మేరు మఠం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిఆర్వో ఆదిమూలం సురేష్ ప్రత్యేకంగా పాల్గొని శివుడి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలేరు నియోజకవర్గ ప్రజలంతా, మేరు కుల బంధువులంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆదిమూలం వీరస్వామి, ది కొండ వెంకటేశంతో పాటు పాల్గొన్నారు.

### ఘనంగా దైద నాగరాజుకు సన్మానం

నార్కట్ పల్లి, ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి ): మండలంలో మనం స్వచ్ఛంద సేవ సంస్థ " ఆధ్వర్యంలో అనునిత్యం నిరుపేదలకు, నిస్సహాయులకు, బాటసారులకు వంద మందికి ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నదానం చేస్తున్న దైద నాగరాజుకు శుక్రవారం 365 వ రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా నార్కట్ పల్లి పత్రిక సోదరులు దైద నాగరాజుకు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, పివిసి న్యూస్ ఛానల్ చైర్మన్ టైగర్ పురం సంతోష్ కుమార్, లోకల్ యాప్ రిపోర్టర్ ఉబ్బని శేఖర్, ప్రజా పోరు పత్రిక విలేఖరి గర్దాసు వెంకటేశ్వర్లు, ప్రజాపక్షం దినపత్రిక విలేఖరి రాధారావు రమేష్, ప్రజా జ్యోతి దినపత్రిక గుండెబోయిన సత్యనారాయణ యాదవ్, అక్షిత ప్రతినిధి చెరుకుపల్లి శాంతి కుమార్, పాల్గొన్నారు.



# నిద్రించే స్థలం కోసం దారుణ హత్య

### 24 గంటల్లో హత్య కేసులో నిందితుడు అరెస్ట్

### డిఎస్పీ శివరాంరెడ్డి

**నల్గొండ ఆగస్టు 29(ప్రజా జ్యోతి**

కనీసం పరిచయం లేని వ్యక్తిని, నిద్రించే చోటుకోసం రాళ్లతో కొట్టి ఓ దుండగుడు దారుణంగా హతమార్చాడు. మర్డర్ కేస్ లో 24 గంటలు గడవకముందే వన్ టౌన్ పోలీసులు కేసును చేదించారని నల్గొండ డిఎస్పి కే శివరామిరెడ్డి తెలిపారు.



వివరాలు ఇలా ఉన్నాయితన భార్య పుట్టిని ఇంటికి వెళ్లడంతో రమేష్ కూడా అన్నపూర్ణ క్యాంటీన్ లో భోజనం చేస్తూ అక్కడే నిద్రిస్తూ కాలం గడుపుతున్నాడు.అదే రాత్రి క్యాంటీన్ లో సిరాజ్ నిద్రిస్తున్న స్థలంలో చింతకింది రమేష్(మృతుడు) పడుకున్నాడు.అది చూసి సిరాజ్ కోపద్రిక్తులై గొడవకు దిగి చేత్తో కొట్టి గొంతు పట్టుకొని చంపుతానని రమేష్ ను బెదిరించి వెళ్లిపోయాడు.తిరిగి సిరాజ్ గంట తర్వాత నిద్రిస్తున్న రమేష్ పై బండరాళ్లతో మృతుడి తలపై బలంగా కొట్టి రాయిని దొరకకుండా కాలేజీ గోడ వెనకాలకు విసిరేశాడు. మృతుడి బావ భాష పాక వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీసీ ఫొటోజ్ ఆధారంగా నిందితుడు సిరాజును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నలగొండ డిఎస్పి శివరాం రెడ్డి నేతృత్వంలో సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఎస్సై వెంకట్ నారాయణ, ఏఎస్ఐ వెంకట్ యాదవ్, సిబ్బంది రబ్బాని, షకీల్, శ్రీకాంత్, శంకర్, జానకి రాములు, సైదులు ఎస్సైలు జూకూరి సైదులు, సతీష్, జిల్లా ఎస్పీ అభినందించారు.

### ఆలేరు పట్టణంలో డ్రైడే ఫ్రైడే, పరిశుభ్రతపై అవగాహన

ఆలేరు, ఆగస్టు 29(ప్రజా జ్యోతి): జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు, కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాలతో వంద రోజుల ప్రణాళిక, ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆలేరు పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పురపాలక సంఘ కమిషనర్ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించడంతో పాటు, పట్టణ ప్రజలు నివసించే ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల వ్యాప్తి, వ్యాధుల నివారణకు క్రమం




తప్పకుండా డ్రైడే కార్యక్రమం పాటించాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రజల ఇంటి సమయంలో నిలువ చేసిన వాటర్ ట్యాంకులు, చెత్తాచెదారాన్ని సిబ్బందితో తొలగించారు. కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ బి. జగన్ మోహన్, వార్డు అధికారులు, రిసోర్స్ పర్సన్, పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల పాఠశాలలో లోపించిన పారిశుధ్యం

### అపరిశుభ్రతగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలి

### ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్

**రామన్నపేట ఆగస్టు 29 ప్రజా జ్యోతి**

రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలలో అపరిశుభ్రంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, పరిశుభ్రత పాటించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలను పరిశీలించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకోవటం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల తరగతి గదుల ముందే పిచ్చిమొక్కలు అపరిశక్యతంగా పెరగడంతో పాములు,దోమలు, పందులు, కోతులు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. వర్షా కాలం కావడంతో సీజనల్ వ్యాదులు ప్రబ్బలే అవకాశం ఉందని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు సొంత పాఠశాలనే ఇలా అధ్వానంగా ఉంటే మిగతా పాఠశాలలను ఎలా కాపాడతారని ప్రశ్నించారు.వెంటనే పిచ్చి మొక్కలను తొలగించి పాఠశాల ఆవరను పరిశుభ్రంగా ఉంచి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యాదాసు చరణ్, వంగల సాయితేజ,కార్తీక్ సంతోష్, నవదీప్, తదితరులు పాల్గొన్నారు.



# సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభకు తరలి రావాలి

ఆలేరు, ఆగస్టు 29(ప్రజాజ్యోతి)



:భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల నాయకుల సమావేశం మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రజా ఉద్యమాల్లోని విశిష్ట సేవలను గుర్తుచేశారు. ఆయన మరణం శ్రామికులోకానికి పెద్ద లోటని, పార్టీ ఒక ముఖ్య నాయకుని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామికులకు ఉపయోగపడే విధంగా ఆయన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఇ.జి.ఎస్)ను పార్లమెంటులో ప్రస్తావించి, ప్రజల కోసం అనేక పోరాటాలు నడిపిన గొప్ప నేత అని అన్నారు. ఆయన అకాల మరణాన్ని పురస్కరించుకొని రేపు 30న హైదరాబాద్ రవీంద్రభారతి వద్ద సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ జరుగుతుందని, ఈ సభలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు పాల్గొననున్నారని తెలిపారు. యాదాద్రి జిల్లా నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఆంజనేయులు, పోతు ప్రవీణ్, మాటూరు జానమ్మ, పొన్నబోయిన రవి, గొట్టిపాముల శ్రీనివాస్, బొడ్డు ఆంజనేయులు ు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా వాడపల్లి లక్ష్మీనృసింహ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం

## ముఖ్య అతిథులుగా ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతులు

## వేలాదిగా తరలివచ్చిన భక్తులు

దామరచర్ల, ఆగస్టు 29,( ప్రజాజ్యోతి ):



పంచనారసింహ క్షేత్రాలలో ఒకటిగా వెలుగొందుతున్న దామరచర్ల మండలం వాడపల్లి సంగమ క్షేత్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



(బిఎల్ఆర్) ఆధ్వర్యంలో కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిగింది. వేలాదిగా భక్తులు తరలివచ్చిన ఈ కార్యక్రమానికి నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి దంపతులు, మరో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు లు ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. స్వాతి నక్షత్రాన్నిపురస్కరించుకొని జరిగిన ఈ ఉత్సవం లో ముందుగా దేవాలయం నుండి ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగింపుగా సమీపంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణమండపంలోకి తీసుకువెళ్లారు. తిరు కళ్యాణమండపంలో స్వర్ణ గిరి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రావణ కుమారాచార్యుల పర్యవేక్షణలో వేద పండితులు ఆగమశాస్త్ర నియమాలకుఅనుగుణంగా స్వామి,దేవేరుల కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగానిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో నూతన దంపతులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుమారుడు సాయి ప్రసన్న కుమార్, వెన్నెల దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దంపతులు స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. పూజారులు కళ్యాణ అక్షితలను, ప్రసాదాలను వారికి అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు అంగరంగ వైభవంగా జరిగిన కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి,పులకరించారు. అనంతరం ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పురాణ ప్రాశస్త్యం ఉండి, కృష్ణ మూసి నదుల సంగమ క్షేత్రంలో హరిహరులకు సాక్షిగా వెలసియున్న దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన ఉండాలన్నారు. గతంలో అభివృద్ధికి నోచుకోని మహిమాన్విత మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి, లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానాలను ఇప్పటికే చాలా వరకు అభివృద్ధి చేశామని, భక్తుల సౌకర్యం కోసం మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఆ స్వామి వారి కృపాకటాక్షాలతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహస్వామి ఆలయ చైర్మన్ పాదిల శ్రీనివాస్, శివాలయం చైర్మన్ కొందూ టి సిద్దయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, గుడిపాటి నవీన్, జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బండి యాదగిరిరెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, రవి నాయక్, రుణాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# కొలనుపాక బిక్కేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం అఖిలపక్ష ఆధ్వర్యంలో రాస్తారోకో



ఆలేరు, ఆగస్టు 29(ప్రజాజ్యోతి):

ఆలేరు, సిద్దిపేట రహదారి పై కొలనుపాక బిక్కేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్ష ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి మంజూరైనప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం నిర్మాణ పనులు చేపట్టకపోవడం విచారకరమని విమర్శించారు. వర్షాకాలంలో వాగు ఉధృతి పెరగడంతో ప్రజలు ప్రాణప్రమాదాలకు గురవుతున్నారని, కొలనుపాక గ్రామం జలదిగ్బంధనంలో చిక్కుకుని అత్యవసర పనులకు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరిట ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బ్రిడ్జి పూర్తికాకముందే పూర్తి అయినట్లుగా వార్తా చానళ్లలో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధర్నాలు చేసి మద్దతు పలికిన ఎమ్మెల్యే, అధికారంలోకి రాగానే హామీలు మరిచిపోయారని మండిపడ్డారు. రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించడంతో పాటు పరిసర గ్రామాలకు కూడా బ్రిడ్జిలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామంలోకి అడుగుపెట్టనీయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు, బిజెపి గ్రామ అధ్యక్షుడు మాసాపేట రాజు, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జంగా స్వామి, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, ఆరే మల్లేశం, మామిడాల బాల మల్లేశం, మామిడాల భానుచందర్, పైసా రాందాస్, నీలా మురళి, తీరాల శంకర్, కోలా క్రాంతి, మామిడాల ప్రవీణ్, ఎదునూరి భాస్కర్, సొంటెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే



మునుగోడు,ఆగస్టు.29 ( ప్రజా జ్యోతి.)

మునుగోడు మండల కేంద్రంలో . సిపిఐ.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు భారీ ఎత్తున మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో భారీగా.ధర్నా. చేపట్టి ప్రభుత్వాలకు. నిరసన కార్యక్రమం తెలియజేశారు. తనంతరం స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చి. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు వ్యవసాయ.రంగంపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఇప్పుడు రైతులకు అడుగు మందు యూరియా అత్యంత అవసరమని ఆరు నెలలు కష్టపడి పండిద్దామన్న పంటకు సరైన ఎరువులు యూరియా అందుబాటులో లేనందున రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు రైతుకు సరిపడా యూరియా అందించాలని ప్రభుత్వా లు యూరియా రైతులకు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని చేశారు ఈ కార్యక్రమంలో%ూశీ% జిల్లా కార్యదర్శి టి వెంకటేశ్వర్లు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా తదితరులుపాల్గొన్నారు

# బత్తాయిలో దళారి,మార్కెటింగ్ వ్యవస్థల తో రైతులకు మద్దతుధర వచ్చేలా కృషి చేస్తాం -తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి






**నిడమానూరు, ఆగస్టు29(ప్రజాజ్యోతి):**

బత్తాయిలో దళారి,మార్కెటింగ్ వ్యవస్థల వల్లన రైతులకు మద్దతుధర, గిట్టుబాటు ధరలు వచ్చేలా కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి హామీ ఇచ్చారు.శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి , కమిటీ సభ్యుల బృందం నల్లగొండ జిల్లాలోని మల్లేపల్లిలో గల ఉద్యాన పరిశోధన స్థానంను సందర్శించారు.అనంతరం నిడమనూరు మండలంలోని గుంటీపల్లి, ఎర్రబెల్లి గ్రామాల్లో గల బత్తాయి తోటలను సందర్శించి రైతులతో మాట్లాడి బత్తాయి సాగులో గల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్ తో తెలిపారు.అదేవిధంగా రైతులకు నాణ్యమైన బత్తాయి మొక్కలు లభ్యం అవ్వడం లేదని తెలిపారు .బత్తాయి తోటలకు బిందు సేద్య పరికరాలు రాయితీలో రావడం లేదని తెలియజేశారు.బత్తాయి తోటల్లో వడపూ (కాయ రాలుట), మంగు, పల్లాకు, వేరు కుళ్ళు తెగులు వంటి చీడ పీడలు, తెగుళ్ళు ఉన్నాయని, ఎన్ని రకాల క్రిమి సంహారక మందులు పిచికారీ చేసినా నివారించలేకపోతున్నారు.బత్తాయిలో దళారి వ్యవస్థ వల్ల, మార్కెటింగ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవటం వల్ల రైతులకు మద్దతు ధర లేదా గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారు. తిరుపతి చీనీ ,నిమ్మ పరిశోధన స్థానం నుంచి తెచ్చుకున్న మొక్కలు నాణ్యంగా లేవని ,కాయ పరిమాణం రాకముందే రాలిపోతున్నాయి . అదేవిధంగా మొక్కలను పరిశీలించి, పరీక్ష చేసి తగిన నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.ఈసమస్యలన్నింటినీ రైతు కమీషన్ చైర్మన్ కు రైతులు వివరించారు.ఈ సమస్యలపై శనివారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహించి నివేదికను ప్రభుత్వానికి అందజేసి, బత్తాయి రైతుల సమస్యలకు తగు పరిష్కార మార్గాలను చూపి,గిట్టుబాట ధర అందించే దిశలో ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ కమిటీ సభ్యులు, జాయింట్ డైరెక్టర్ బాబు , కమిషన్ సభ్యులు భూమి సునిల్ , చెవిటి వెంకన్న యాదవ్,మర్రికంటి భవానీ రెడ్డి,జిల్లా ఉద్యాన ,పట్టు పరిశ్రమ అధికారి సుభాషిణి , డిడిఎం పద్మావతి,డిఎం చాయావతి మండల తహసీల్దార్ కృష్ణయ్య , వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు సరిత , ఉద్యాన జిల్లా అధికారులు అనంత రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ అంకటి సత్యం , వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి ముని కృష్ణయ్య, మురళి , రిషిత, శ్వేత, విద్యా సాగర్, నసీమా, సీఐ సతీష్ రెడ్డి , ముంగి శివ మారయ్య, యడవెల్లి వల్లభ్ రెడ్డి,కోండాశ్రీనివాస్ రెడ్డి, నూకల వెంకట్ రెడ్డి,సురుగురు శ్రీనివాస్ రెడ్డి,ముల్క శ్రీనివాస్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, విజయ్ నందికొండ మట్టారెడ్డి,చెరక శ్రీను, మోసాల శ్రీను,పోలే రవి ,రూపని కృష్ణయ్య, మహమ్మద్ జానీ పాషా ,సిరిశాల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,సిబ్బంది, మార్కెట్ సెక్రెటరీ చందర్ రావు,సైదాచారి, సత్యనారాయణ, ఉపేందర్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిపెంచుకోవాలి :ఎంపీడీవో జలంధర్ రెడ్డి



వలిగొండ ఆగస్టు28(ప్రజాజ్యోతి ప్రతినిధి)

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడల్లో రాణించాలని ఎంపీడీవో జలంధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడలను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో సమానంగా క్రీడల్లో పాల్గొనాలని, క్రీడల ద్వారా విద్యార్థులలో స్నేహభావం నాయకత్వ లక్షణాలు శారీరక దారుఢ్యం మానసిక వికాసం పెంపొందుతుందని, విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో పాల్గొని జిల్లాకు మండలానికి పాఠశాలకు పేరు తీసుకురావాలని రయీా ఉన్నిసా బేగం, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా ఏఈఓలపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఏవోపై చర్యలు తీసుకోవాలి...

**తెల్ల మల్ల హుస్సేన్.. హ్యూమన్ రైట్స్ అధికారి**

**తుంగతుర్తి, ఆగస్టు 29, (ప్రజా జ్యోతి):**



తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ మహిళ ఏఈఓ ను అదే కార్యాలయంలో పనిచేస్తున్న మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ రాత్రి సమయంలో ఫోన్ చేసి అసభ్యంగా మాట్లాడుతున్నాడని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా హ్యూమన్ రైట్స్ అధికారి తేల్ల మల్ల హుస్సేన్ అన్నారు. శుక్రవారం మహిళ చేసిన ఫిర్యాదు పై ఆయన తుంగతుర్తి శాఖ కార్యాలయానికి వచ్చి అగ్రికల్చర్ అధికారిని నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళా ఏఈఓపై అసభ్యకరంగా మాట్లాడిన తుంగతుర్తి ఏవో బాలకృష్ణ, నూతనకల్ ఏవో మురళిలపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మహిళ ఉద్యోగి మాట్లాడుతూ... గురువారం రాత్రి సూర్యాపేటలో ఇంటికి వెళ్లిన సమయంలో రాత్రి పది గంటల సమయంలో వ్యవసాయ అధికారి ఫోన్లో అసభ్యకరంగా మాట్లాడి, బెదిరించినట్లు తెలిపింది. సమాజంలో మహిళలు కష్టపడి ఉద్యోగాలు చేస్తున్న తరుణంలో, ఈ విధంగా జరగడం సిగ్గుచేటనీ ఆమె తెలిపింది. తక్షణమే జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ పూర్తిస్థాయిలో విచారణ జరిపి, మహిళా ఉద్యోగులకు భద్రత కల్పించవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. తుంగతుర్తి,నూతనకల్ ఏవోలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఉత్తరాలు రాసిన ఉద్యమకారులు

**వలిగొండ ఆగస్టు29(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

: మండలకేంద్రంలోని మలిదశ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు, కాంగ్రెస్ పార్లమెంటరీ పక్ష నాయకుడు రాహుల్ గాంధీకి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ శుక్రవారం ఉత్తరాలు రాసి పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో మారగోని శ్రీనివాస్ గౌడ్, జోగు అంజన్న,ఎస్ కే చాంద్ పాషా, శీలం స్వామి, మల్లం వెంకటేశం, చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని రవీందర్,కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు సత్తయ్య, ఎల్లంకి మహేష్ ,బొడిగే సుదర్శన్, ఎదురుగట్ల యాదగిరి, ఎదురుగట్ల పెద్ద యాదగిరి, లక్ష్మయ్య సందయ్య, ఐటిపాముల పుష్ప, బురాని మున్నికౌర్, దండ మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రజల్లో పట్టు కోల్పోయింది : కాంగ్రెస్

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాజ్**

**ఆలేరు, ఆగస్టు 29(ప్రజాజ్యోతి):**



రాష్ట్రంలో పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ ప్రజల్లో పట్టు కోల్పోయిందని ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం తప్ప ప్రజలు బాగుపడలేదు. లక్షల కోట్ల అప్పు తెచ్చి రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీశారు అని విమర్శించారు. ఎమ్మెల్యేగా పది ఏళ్ళు పనిచేసిన గొంగిడి సునీత ప్రాంత అభివృద్ధికి ఏమి చేశారో చెప్పాలని ఎజాజ్ ప్రశ్నించారు. ప్రజల కోసం చేయాల్సింది చేసి ఉంటే, ఇప్పుడు ఓట్ల కోసం వంతెన గుర్తొచ్చేది కాదు. చిల్లర రాజకీయాలు మానుకోవాలి అని అన్నారు.కొలనుపాక హై లెవెల్ వంతెనపై మాట్లాడుతూ, ముప్పై నాలుగు కోట్లతో నాలుగు నెలల క్రితమే మంత్రి నిధులు మంజూరు అయినా అప్పటి ప్రభుత్వ హయాంలో వంతెన ఎందుకు నిర్మించలేదో చెప్పాలి అన్నారు. ఎన్నికల కోసం చేసే చౌకబారు రాజకీయాలను ప్రజలు పట్టించుకోరు. వచ్చే వర్షాకాలం ప్రారంభానికి ముందే బ్రిడ్జి పూర్తి అవుతుంది అని ఎజాజ్ స్పష్టం చేశారు.

## బీసీల యుద్ధభేరిని విజయవంతం చేయండి



**మునగాల ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):-**

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్య క్షుడు పొనుగోటి రంగా ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ. ఈ నెల 31న రవీంద్రభారతిలో బీసీల యుద్ధభేరి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పార్టీ పరం గా 42 శాతం టికెట్లు ఇస్తామంటే ఒప్పుకునేది లేదని, చట్టపరమైన హక్కుగా 42 శాతం రిజర్వే షన్లు ఇవ్వాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లు పెంచే విషయంలో ఘర్షణ వైఖరి అవలంబించకుండా సాధించే మార్గాలు పరిశీలించాలని సూచించారు. అఖిల పక్ష సమావేశాలు, బీసీ సంఘాల సమావేశాలు, న్యాయ నిపుణులు, అడ్వకేట్లతో సమావేశాలు జరిపి పరిష్కార మార్గాలు సాధించాలని కోరారు. బీసీల యుద్ధభేరికి వివిధ బీసీ సంఘాల నాయకులు, బిసి ఉద్యమకారులు, మేధావులు, విద్యార్థి సంఘాలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం వారు కోరినారు.

# ఎస్ఎస్ స్కూల్ లో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు ..కరెస్పాండెంట్ సత్య శ్రీ

**నల్గొండ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)**

పట్టణ కేంద్రంలోని ఎస్ ఎస్ స్కూల్ లో ఘనంగా స్పోర్ట్స్ డే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అథ్లెటిక్స్, రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్, కోకో, కబడ్డీ వంటి ఆటలలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సత్య శ్రీ మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థులలో ఆరోగ్యం, శారీరక దారుఢ్యం మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మా విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల పి.ఈ.టి. అక్బర్ మరియు పవిత్ర లను అభినందిస్తూ, విద్యార్థులను నేషనల్ ప్లేయర్ గా క్రీడాస్ఫూర్తిని తీర్చిదిద్దాలవలసిందిగా తెలియజేశారు.




## దళితుడిపై దాడి చేసిన వారిని శిక్షించాలి :



**నడిగూడెం, ఆగస్టు 29, ప్రజా జ్యోతి:**

దళితులపై దాడి చేసిన వ్యక్తులపై వెంటనే కేసు నమోదు చేయాలని మాల మహానాడు కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జా అంజి డిమాండ్ చేశారు.శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు నాయకులతో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ నడిగూడెం మండలం చెన్నకేశవపురం గ్రామంలో దళిత కులానికి చెందిన గొబ్బి నరేష్ పై కొంతమంది వ్యక్తులు దాడి చేసి గాయపరిచారని ,దాడి చేసిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని కోరారు.దళితులపై దాడి చేసిన వారిపై కేసులు పెట్టకుండా నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమం చేపడతామని తెలిపారు.సమావేశంలో మాల మహానాడు నాయకులు, దారా జేజబాబు, దారా చంద్రయ్య, బిరుదుగడ్డ విజయ్ బాబు, ధారా నాగేశ్వరరావు, దారా శీను, గొబ్బి చంద్రమ్మ,గొబ్బి వెంకన్న,మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీడిన విద్యార్థి అనుమానాస్పద మృతి కేసు మిస్టరీ

ట్రాక్టర్ ఇనుప గొర్రు తగిలి మృతి, నిందితుని అరెస్టు

మిర్యాలగూడ, ఆగస్టు 29,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఈనెల 17న తెల్లవారుజామున జరిగిన విద్యార్థి మాధగోని ఈశ్వర్ అనుమానాస్పద మృతిని ఎట్టకేలకు వన్టౌన్ పోలీసులు ఛేదించారు. మృతికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ గోరంట్ల రఫెల్ ను అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం కేసు వివరాలను వన్టౌన్ సిఐ మోతీరామ్ వివరించారు. కనగల్ మండలం, కంచనపల్లి గ్రామానికి చెందిన గోరంట్ల రఫెల్ మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామంలోని తల్లిదండ్రులకు చెందిన పొలాన్ని తన సొంత ట్రాక్టర్ తో దున్ని, తిరిగి స్వగ్రామానికి వెళ్లే క్రమంలో ట్రాక్టర్ ఇంజన్ పై 10 అడుగుల పొడవున్న ఇనుప గొర్రు ను అమర్చి ఎలాంటి జాగ్రత్తలు లేకుండా అతివేగంగా వెళుతూ బైక్ పై వస్తున్న మృతుడు ఈశ్వర్ ను బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో మృతి చెందాడు. దీంతో భయపడిన సదరు నిందితుడు అక్కడి నుండి పారిపోయాడు. ఈ మృతి విషయంలో అనేక అనుమానాలు వ్యక్తం కావడంతో కేసును చాలెంజిగా తీసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలించి, ముగ్గురు ప్రత్యక్ష సాక్షులు చెప్పిన విషయాలు ఆధారంగా శుక్రవారం ప్రమాదానికి కారణమైన టాక్టర్ను నిందితున్ని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేసు చాకచక్యంగా చేదించిన సీఐ మోతిరామ్, సిబ్బంది డి సైదులు, ఎన్. శ్రీనివాస్, బి. వీరబాబు, జి నరసింహ, ఎస్.కె తమీజుద్దీన్, ఆర్ ప్రసాదులను డిఎస్పి రాజశేఖర్ రాజు,ఎస్పీ శరత్చంద్ర పవార్ లు ప్రత్యేకంగా అభినందించారు.

## కబేళాకు తరలిస్తున్న 11 పశువులను పట్టివేత

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)**



మహేంద్ర వాహనంలో కుక్కి అక్రమంగా కబేళాకు తరలిస్తున్న 11 పశువులను పట్టుకున్నట్లు ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, తునికి నుండి ఆవల నానాజీ, రుత్తల రమేశ్, గోళ్ళు వెంకట రమణ అను వ్యక్తులు అక్రమంగా హైదరాబాద్ లోని, బహదూర్పూర కబేళాకు 11 పశువులను భూదాన్ పోచంపల్లి మండలంలోని పెద్దరావులపల్లి మీదుగా తరలిస్తుండగా గ్రామ శివారులో పోలీసులు పట్టుబడి చేసి రాజాపేట మండలంలోని సహాయోగ నంధిశాల గోషాలకు తరలించి, ముగ్గురిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వీధి కుక్కల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**చండూరు ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)**



100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో వీధి కుక్కల నియంత్రణపై అవగాహన కార్యక్రమంను శుక్రవారం నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యా సంస్థల యందు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మున్సిపల్ కమిషనర్ మల్లేశం,స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ కుక్క కాటు నుండి స్వీయ రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాటికి దగ్గరగా నడుస్తూ భయపెట్టి రాళ్లు, కర్రలతో దాడి చేస్తే మీదకు కరవడానికి వస్తాయని, అదేవిధంగా చిన్న కుక్కపిల్లల దగ్గరకు వెళితే తల్లి కుక్క కరిచే ప్రమాదం ఉందని తెలిపారు.వీధి కుక్కల దాడులను నివారించడానికి విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, వాటిని రెచ్చగొట్టకూడదని తెలిపారు. వీధి కుక్కలకు దూరంగా ఉండాలని,వాటికి ఆహారం వేయకూడదని,అవసరమైతే సమీపంలో పెద్దలకు లేదా అధికారులకు తెలియజేయాలని తెలిపారు. కుక్క కరిస్తే వెంటనే సబ్బుతో గట్టిగా ఒత్తి కడిగి సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలని తెలిపారు. కుక్క కరిచిన 24 గంటల లోపు టీకాను వేయించుకోవాలన్నారు. పాఠశాల విద్యార్థులకు పెంపుడు కుక్కల గురించి అవగాహన లేకపోవడం వల్లే వాటి బారిన పడుతున్నారని, దీనిని నియంత్రించడానికి విద్యార్థులకు కూడా సరియైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే గాంధీజీ పాఠశాలలో ఇట్టి అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేశామని తెలిపారు.

# ఘనంగా జాతీయ క్రీడా,తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**అనంతగిరి ఆగష్టు 29 ప్రజా జ్యోతి :**

అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా,తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు,ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఎం పురుషోత్తమరావు మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యం, ప్రశస్థి,తెలుగు సాహిత్యాన్ని వ్యవహారిక భాషలో రాయడానికి గిడుగు రామ్మూర్తి విశేష కృషి చేసినట్లు కొనియాడారు.అలాగే భారతదేశం తరఫున వరుసగా 3 ఒలింపిక్ క్రీడల్లో బంగారు పతకాలు సాధించి పెట్టి, భారత హాకీ స్వర్ణ యుగానికి ధ్యాన్ చంద్ నాంది పలికారన్నారు.మహనీయుల కృషి,పట్టుదలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.విద్యార్థులంతా ధ్యాన్ చంద్‌ని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో తద్వారా జీవితంలో ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ,ఉపాధ్యాయులు జయ,వాహిని,మాధవి,శ్రీధర్, గురుస్వామి ,గోవింద్ రెడ్డి,హర్షవర్ధన్,శ్రీని వాస్,రవి,లింగయ య్య,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపు హామీ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్

**మోతె ఆగస్టు 29( ప్రజా జ్యోతి ):**




మోతె మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల ఇంచార్జి కుటుంబరావు మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లను వెంటనే పెంచి అందించాలని కోరారు. పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువుల జీవనోపాధి పెన్షన్‌లపైనే ఆధారపడి ఉందని, ధరలు పెరిగిన ఈ పరిస్థితుల్లో పెన్షన్ పెంపు అత్యవసరమని ఆయన అన్నారు.ప్రజల్లో విశ్వాసం నిలుపుకోవాలంటే ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన అవసరం ఉందని కుటుంబరావు స్పష్టం చేశారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బైరూపంగు విజయ్, కార్యదర్శి గురిజాల వెంకన్న, ప్రత్యేక అధికారి ప్రభాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## భత్తుల శ్రీహరిని పరామర్శించిన చల్లమల కృష్ణారెడ్డి

చౌటుప్పల్, ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి ) ధర్మాజీ గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ బత్తుల శ్రీహరి కుమారుడు, బత్తుల శ్రావణ్ కుమార్ ఇటీవల్ల అనారోగ్యం మరణించారు. కాగా ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల కృష్ణ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం బత్తుల శ్రీహరి పరామర్శించారు. శ్రావణ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే శ్రావణ్ కుమార్ మరణించడం బాధాకరమని అన్నారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనాల ఏర్పాట్లను పరిశీలన

**అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ**



**నాగార్జునసాగర్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)**

గణేష్ నిమజ్జనాల ఏర్పాట్లను శుక్రవారం నాగార్జునసాగర్ సమ్మక్క సారక్క సమీపంలో ఉన్న పుష్కర ఘాట్ వద్ద గణేష్ నిమజ్జనాల ఏర్పాట్లను నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ, మిర్యాలగూడ డి.ఎస్.పి,రాజశేఖర్ రాజు, పెద్దవూర,తాసిల్దార్,రఘు,లతో పరిశీలించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని,అన్నారు,గణేష్ నిమర్జనాలకు వచ్చిన విగ్రహాలకు,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ా,క్రేన్ సదుపాయం,విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు,ఈ నిమజ్జన కార్యక్రమంలో అన్ని శాఖల సమన్వయంతో గణేష్ నిమర్జనాలను ప్రశాంతంగా నిర్వహి ంచేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు,వీరి వెంటనందికొండ మున్సిపల్ కమిషనర్,వేణు,నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ,శ్రీను నాయక్,సాగర్ ఎస్ఐ ముత్తయ్య,పెద్దవూర ఎస్ఐ ప్రసాద ్,పెద్దవూర ఆర్ఐ దండా శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు,

## మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవో కు వినతి

**చండూరు ఆగస్టు 29(ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూర్ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా వెళ్లి ఆర్డీఓ, ఎమ్మార్వో కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి కాసాల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో సమస్యలు కుప్పలు తిప్పలుగా ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,వివిధ



గ్రామాలకు లింకు రోడ్లు లేవని, డ్రైనేజీల సమస్య వల్ల దోమలు అధికంగా ఉండి ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయని వీటిని త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వీటితో పాటు మండలంలోని సాగునీటి ప్రాజెక్టులైన శేషిలేటి ఫీడల్ ఛానల్, బెండాలమ్మ చెరువు మరియు వెల్మకన్నే ఫీడల్ ఛానళ్ళ పనులను పునరుద్ధరించాలని కోరారు. మున్సిపల్ ఇంచార్జ్ బొడిగే అశోక్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రభుత్వం నిర్మించిన పబ్లిక్ పార్కులకు తాళాలు వేసి నిరుపయోగంగా ఉంటున్నాయని, కార్యక్రమంలో మండల మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న,తడకమల్ల శ్రీధర్, రావిరాల శ్రీను,ఇరిగి ఆంజనేయులు,ఏనుగు వెంకట్ రెడ్డి,వరికుప్పల యాదగిరి, సామ వెంకట్ రెడ్డి, తీరందాసు శ్రీను ప్రధాన సురేష్ ,తలారి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి...!

**కనీస సౌకర్యాలు భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలి**

**- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**

**పలుచోట్ల నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన**





**మిర్యాలగూడ, ఆగస్టు 29,( ప్రజాజ్యోతి ):**

గణేష్ నిమజ్జనోత్సవం సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం డివిజన్లో పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన నిమజ్జనోత్సవం పాయింట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. దామర చర్ల మండలం వాడపల్లి కృష్ణా నది వద్ద, వేములపల్లి మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ వద్ద, అనుముల మండలంలోని 14వ మైల్ రాయి వద్ద, పెద్దవూర మండలం దెయ్యాల గండి (నాగార్జునసాగర్) కృష్ణా నది వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన తాగునీటి, పారిశుధ్య సౌకర్యాలు, లైటింగ్, బారికేడ్ల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణకు, భద్రత చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జోత్సవానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తారని, వారిని కట్టడి చేసేందుకు పోలీసు సిబ్బందిని, అత్యవసర అవసరాల కోసం వైద్య బృందాలను, నిరంతరం విద్యుత్ సరఫరా అందించేందుకు సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది, పరిస్థితి చర్యలు చేపట్టేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఏర్పాట్లను ఆయా మండలాల తహసిల్దార్లు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్, వైద్య విద్యుత్ ఆర్ అండ్ బి శాఖ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా శాంతియుతంగా గణేష్ నిమజ్జనం జరిగేందుకు అధికారులు సిబ్బంది పనిచేయాలన్నారు. ఆయన వెంట మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, విద్యుత్ డి ఈ శ్రీనివాస్, ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుల పూజలు




**చండూరు ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)**

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు వాడ వాడల గణేష్ పూజలు ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం రాత్రి వేళలు కోలాట ఆటలు, మహిళలు బతుకమ్మ ఆటలు, భజన కీర్తనలతో ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది ఆయా మండపాలలో కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుంకుమ పూజతో సౌభాగ్యం సిద్ధిస్తుంది

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 29(ప్రజాజ్యోతి):సాక్షాత్ మహాలక్ష్మి దేవి కుంకుమలో వెలసి ఉంటున్నందున మహిళలకు కుంకుమ పూజతో సౌభాగ్యం సిద్ధిస్తుందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంగోత్ భావ్ సింగ్



అన్నారు.వినాయక నవరాత్రుల భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ 46వ వార్డు విద్యానగర్ లోని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రులు తొమ్మిది రోజులపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.సకల విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపతి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

## రోడ్డు వేశారు..... బ్రిడ్జి మరిచారు

**-సంవత్సరాలు గడుస్తున్న**

**బ్రిడ్జికి మోక్షం ఎప్పుడో**

**-ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ**

**మునగాల ఆగస్టు 29 ప్రజా జ్యోతి):-**



మునగాల మండలం కలుక గ్రామం నుండి నడిగూడెం మండల కేంద్రానికి రోడ్డు నిర్మించి పది సంవత్సరాలు కావస్తున్న నేటి వరకు బ్రిడ్జి నిర్మించకపోవడంతో ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. భారీ వర్షం వచ్చినప్పుడు కలుకోవా గ్రామ ప్రజలు నడిగూడెం మండల కేంద్రానికి చేరుకోవడానికి వాగు దాటడానికి ఇబ్బంది పడుతున్నారు. కనుకోవా విజయ రాఘవాపురం జగన్నాధపురం గ్రామాలకు చెందిన ప్రజలు నడిగూడెం మండల కేంద్రం నుండి ఖమ్మం వెళ్లడానికి దారి ఉండడంతో నిత్యం రద్దీగా ఉండే రోడ్డు కావడంతో బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని వెంటనే అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మించే ఏర్పాట్లు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ అధికారులను కోరారు.



## తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్



**చండూరు ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి):**

చండూర్ మున్సిపాలిటీలో ఒకటవ వార్డులో సత్య హరిచంద్ర నగర్ లో గణేష్ నవరాత్రుల ఉత్సవం భాగంగా గణేష్ మండపాల వద్ద తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ డాక్టర్ సురేష్ నాయక్, డాక్టర్ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ని నిర్వహించారు. ఈ క్యాంపులో బిపి, థైరాయిడ్, షుగర్, ఆయాసం, ఉబ్బసం, కండరాల బలహీనత, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా, కిడ్నీ, తలనొప్పి సంబంధిత వ్యాధులకు చికిత్స చేసి ఉచిత మెడిసిన్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవయువ యూత్ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ



**సూర్యాపేట టౌన్,ఆగస్టు 29(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాలక్ష్మి దేవి కుంకుమలో వెలసి ఉంటున్నందున మహిళలకు కుంకుమ పూజతో సౌభాగ్యం సిద్ధిస్తుందని అన్నారు.వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో యామా సంతోష్, కలకోట లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, జూలకంటి నాగరాజు, గుండా ఉపేందర్, బుద్ధ భానుతేజ, మిర్యాల శ్యాంప్రసాద్, సతీష్, అనిత, లక్ష్మీ, వసంత, జ్యోతి, సంధ్య, పద్మ, శ్రీదేవి,మమత తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు, ఇంకుడు గుంతలపై సమీక్ష

చౌటుప్పల్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి ) : గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎన్ శోభారాణి తెలిపారు. చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం జెడ్పి సీఈవో శోభ రాణి పంచాయత్ సెక్రటరీలు, ఈజీఎస్ సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి పనుల జాతర, ఇంకుడు గుంతలు, ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష చేసి పలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సందీప్ కుమార్, ఎంపీఓ ఊట్కూరు అంజిరెడ్డి, ఏపీవో ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా సమావేశం అనంతరం సీఈఓ మండలం లోని తూప్రాన్ పేట గ్రామ హాస్టల్ లో నిద్ర చేయడం కోసం వెళ్ళినారు.



# కస్తూరిబా బాలికల పాఠశాలలో మండల ప్రత్యేక అధికారి పాఠశాలలో నిద్ర

**గుండాల ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) :** గుండాల మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల పరిసరాలు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రతి పథకం విద్యార్థులకు అందే విధంగా ప్రభుత్వం నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు పాఠశాలలో నిల్వ ఉన్న బియ్యం, పప్పు దినుసులను, కూరగాయలు పరిశీలించారు విద్యార్థులకు అవసరమైన ప్రతి ఒక్కటి సమకూర్చాలని అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులకు అందుతున్నావు వసతులు విద్యపై పూర్తి సమాచారం సేకరించారు ఈ సందర్భంగా రాత్రి బస పాఠశాలలో ఏర్పాటు చేశారు విద్యార్థులకు అందుతున్న ప్రతి విషయంపై క్షుణ్ణంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఓ విజయలక్ష్మి ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ యాకూబ్ పాషా బేగం పాఠశాల సిబ్బంది ఉన్నారు.





## ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటాను

**ముఖ్యమంత్రితో మరోసారి మాట్లాడుతాను**

**నన్ను నమ్మండి మంచి రేటు ఇప్పించేందుకు కృషి చేస్తాను .. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్, ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి ) :**

ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు తాను అండగా నిలబడతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భరోసా కల్పించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలిసి తమ ఇబ్బందులను వివరించి తమను ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం, నాయకులు పరిశ్రమల యాజమాన్యాలతో కుమ్మక్కై ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మార్చారన్నారు. ఆనాటి రాజకీయ నాయకులు తప్పులు చేసి తమకు ఏమీ తెలియదు అన్నట్లుగా మీతో కలిసి ధర్నాలు చేయిస్తున్నారు గత ప్రభుత్వం దివిస్ తో కుమ్మకయిందని ఎమ్మెల్యే ఆరోపించారు. మీకు న్యాయం జరగాలనేదే నా కోరిక, మంచి రేటు ఇపించే ప్రయత్నం చేస్తానన్నారు. భూముల సేకరణ ప్రాసెస్ ఎంతవరకు వచ్చిందని ఫోన్లో అధికారులను అడిగి తెలుసుకొని కొన్ని రోజుల వరకు తాత్కాలికంగా ప్రాసెస్ ను ఆపండని అధికారులకు సూచించారు. మరొక సారి అలైన్ మెంట్ గురించి అధికారులుతో చర్చిస్తానని, రేపు అసెంబ్లీలో ముఖ్యమంత్రి తో మాట్లాడి మీ సమస్యను తెలియజేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. ఒక పార్టీకి కాదు, నేను మునుగోడు ప్రజలందరికి ఎమ్మెల్యే నని, నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చాను, రైతుల బాధలు నాకు తెలుసన్నారు. నాపై నమ్మకం ఉంచండి మీకు న్యాయం జరిగే వరకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు వెన్ రెడ్డి రాజు, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, వెలగ రాజశేఖర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, ఎండి హస్సు, బత్తుల విప్లవ్ కుమార్, మొగుదాల రమేష్, సందగళ్ళ సతీష్, బోయ దేవేందర్, సుర్వి నరసింహ, షేక్ జానీ, ఆవుల యేసు తదితరులు పాల్గొన్నారు.



## గల్లంతైన వ్యక్తి మృతదేహం తడకమళ్ళ వద్ద లభ్యం

**మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 29,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలంలోని తడకమల్ల శివారు సాగర్ ఎడమ కాలువ తలుపుల వద్ద శుక్రవారం బచ్చు నారాయణ(95) మృతదేహం దొరికినట్లు రూరల్ ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపారు. త్రిపురారం మండలం బాబు సాయి పేట గ్రామానికి చెందిన మృతుడు నారాయణ గురువారం రాత్రి బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి ఎడమ కాలువలో పడిపోయాడు. కుమారుడు సాంబయ్య ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని మృతదేహం కోసం వెతుకుతుండగా తడకమల్ల శివారులో లభ్యమైనట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.



## మృతుని కుటుంబానికి జెల్లా పరమేష్ యువసేన చేయూత

**రాజాపేట మండలం, ఆగస్టు 29(ప్రజా జ్యోతి)**

రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన ఆముదల రమేష్ ఇటీవల మరణించడం జరిగింది,వారి కుటుంబానికి జెల్లా పరమేష్ యువసేన 5000 రూపాయలు మరియు 50 కేజీల బియ్యం మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెల్లా కర్ణాకర్, కొత్తపల్లి ప్రసాద్, ఒరుగంటి నాగరాజు, రంగ బాల నరసయ్య, యాకూబ్ పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**గణేష్ ఊరేగింపు సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యత వహించాలి**

**సాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య**

నాగార్జునసాగర్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ పట్టణ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని సాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు,శుక్రవారం నాగార్జునసాగర్ పైలన్ కాలనీ,హిల్ కాలనీ,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో పట్టణ ఎస్ఐ సమావేశం




నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను పట్టణ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు,గణేష్ ని విగ్రహాలను ఊరేగింపు సమయంలో ట్రాఫిక్కు అంతరాయం లేకుండా నిర్వహించుకోవాలి,ఊరేగింపు సమయంలో డీజే లకు అనుమతి




లేదు,వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులే బాధ్యత వహించాలి,గణేష్ మండపాల వద్ద ఎవరైనా తెలియని వారు అనుమానాశ్రయముగా కనిపిస్తాయి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి,ఉత్సవ కమిటీ సభ్యులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలి,నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 29(ప్రజాజ్యోతి):



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ,కొత్త రేషన్ కార్డుల కార్యక్రమం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి 318 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు.ఇందులో భాగంగా సూర్యాపేట 17వ వార్డు చింతలచెరువుకు చెందిన 20 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పాలనలో సూర్యాపేటలో కేవలం 192 ఇల్లు మాత్రమే ఇచ్చారని,మరికొన్ని ఇళ్లు నిర్మించినప్పటికీ పంపిణీ చేయకపోవడం వలన శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.గత పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎవరికి రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.17వ వార్డు చింతల చెరువు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అయితగాని సైదులు మాట్లాడుతూ ఈరోజు ఒక చారిత్రాత్మకమైన రోజు అని,పేదవాడికి సొంత ఇల్లు నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది మంది పేదలకు సొంతిల్లు కల సాకారం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రేగట్టి సైదులు, మెరుగు మదన్,మాల్సూర్, అశోక్, రాంబాబు, పవన్,నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31న కోదాడకు మందకృష్ణ మాదిగ రాక

కోదాడ టౌన్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలో ఆర్ఎస్పీ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చిమిరియాల గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు 6000 రూపాయలు, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులకు 4000 రూపాయలు, పూర్తి అంగవ్యం ఉన్నవారికి 15000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాది నాయకత్వంలో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల కోదాడ నియోజకవర్గ సంగాల మహాసభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి దుడ్డేల గోపి మాదిగ, డిహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు దావీదు మాదిగ పాల్గొన్నారు.

# ఇరాన్ ప్రయాణంపై కేంద్రం కీలక నిర్ణయం

హైదరాబాద్,

ఇరాన్కు ప్రయాణించే భారత పౌరులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశానికి వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 'ఎమిగ్రేషన్ క్లియరెన్స్' (వలస అనుమతి) తీసుకోవాలని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఇరాన్ ప్రయాణానికి ఈ క్లియరెన్స్ నుంచి మినహాయింపు ఉండేది. అయితే, ఆ మినహాయింపును రద్దు చేస్తూ భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.భారత పౌరుల భద్రత, వారి ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. ఎమిగ్రేషన్ చట్టం, 1983లోని సెక్షన్ 41(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అ ధికారాలను ఉపయోగించి ఈ కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చినట్లు వివరించింది. ఈ తాజా ఉత్తర్వులతో, 2006 డిసెంబర్ 28న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఇరాన్ ప్రయాణానికి కల్పి ంచిన మినహాయింపు పూర్తిగా రద్దయింది. ఫలితంగా, ఉద్యోగం, పర్యటన, లేదా మరే ఇతర కా రణంతో ఇరాన్కు వెళ్లాలనుకునే భారత పౌరులు ఇకపై తప్పనిసరిగా ఎమిగ్రేషన్ క్లియరెన్స్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ మార్పు తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

# రేపు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం... రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు

**తనకు బాస్ లు ఎవరూ లేరన్న రాజాసింగ్**

**స్వతంత్ర అభ్యర్థిగా అసెంబ్లీకి వెళతానని వ్యాఖ్య**

**తెలంగాణలో బీజేపీ భ్రష్టు పట్టిందన్న రాజాసింగ్**

తెలంగాణ శాసనసభ సమావేశాలు రేపు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను అసెంబ్లీకి స్వతంత్ర సభ్యుడిగానే హాజరవుతానని, ఇకపై తనను ఎవరూ కట్టడి చేయలేరని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని రాజాసింగ్ తీవ్రంగా విమర్శించారు. పార్టీలోని కొందరు నేతల వైఖరి వల్లే ఈ దుస్థితి దాపురించిందని, వారి వల్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆరోపించారు. "ఇప్పుడు నాకు ఎవరూ బాస్లు లేరు. నన్ను ఎవరూ అదుపు చేయలేరు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం దొరికింది" అని రాజాసింగ్ అన్నారు.తానుగా మళ్లీ బీజేపీలో చేరే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు.